పరేడ్‌గ్రౌండ్స్‌లో అమరుల స్మారక చిహ్నం వద్ద నివాళులర్పించి గౌరవ వందనం చేస్తున్న సీపీ అవినాష్ మహంతి

అంబర్‌పేట్‌లోని రాచకొండ సీపీఆర్ హెడ్ క్వార్టర్స్‌లో సీపీ సుధీర్‌బాబు, అధికారులు

పోలీస్ అమరులకు నివాళి

సిటీబ్యూరో, అక్టోబర్ 21 (నమస్తే తెలంగాణ): ప్రజలకు భద్రత కల్పించడంలో భాగంగా తమ ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల సేవలు మరవలేనివని సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్‌లు అవినాష్ మహంతి, సుధీర్‌బాబు అన్నారు. సోమవారం సైబరాబాద్ కమిషనరేట్‌లోని పరేడ్‌గ్రౌండ్స్‌లో, అంబర్‌పేట్‌లోని రాచకొండ సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో నిర్వహించిన సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీసు అమరుల స్మారక చిహ్నం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎస్‌డబ్ల్యూ అదనపు డీసీపీ శ్రీనివాస్‌రావు దేశవ్యాప్తంగా విధినిర్వహణలో ప్రాణాల కోల్పోయిన 214మంది పోలీసుల పేర్లను ప్రకటించారు. అనంతరం ఆమన్‌గల్ ఎస్ఐ కె.హనుమంత్‌రెడ్డి, తలకొండపల్లికి చెందిన కానిస్టేబుల్ ఫహీముద్దీన్, ఆర్మ్‌డ్ కానిస్టేబుల్ ఈశ్వర్‌రావు కుటుంబాలను సీపీ మహంతి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ సీపీ డి.జోయల్ డెవిస్, మాదాపూర్, మేడ్చల్, శంషాబాద్, బాలానగర్, రాజేంద్రనగర్ డీసీపీ లు జి.వినీత్, కోటిరెడ్డి, రాజేశ్, సురేశ్ కుమార్,శ్రీనివాస్, క్రైమ్ విభాగం డీసీపీ నర్సింహా, ఈఓడబ్ల్యూ డీసీపీ ప్రసాద్, ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ డీసీపీ సృజన, సైబర్‌క్రైమ్స్ డీసీపీ శ్రీబాలాదేవి, ఎస్‌బీ డీసీపీ సాయిశ్రీ , అలాగే రాచకొండ పరిధి నుంచి యాదాద్రి, మల్కాజిగిరి, ఎల్బీనగర్ డీసీపీలు రాజేశ్ చంద్ర, పద్మజా, ప్రవీణ్‌కుమార్, ఎస్బీ డీసీపీ కరుణాకర్, అడ్మిన్ డీసీపీ ఇందిరా, క్రైమ్స్ డీసీపీ అరవింద్ బాబు, షీ టీమ్స్ డీసీపీ ఉషా విశ్వనాథ్, ట్రాఫిక్ డీసీపీలు మనోహర్, శ్రీనివాస్‌లు, ఎస్ఓటీ డీసీపీ మురళీధర్‌తో పాటు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఆ బార్ యజమానుల అరెస్ట్

బంజారాహిల్స్, అక్టోబర్ 21: బార్‌కు వచ్చే కస్టమర్లను ఆకర్శించేందుకు యువతులను ఎరగా వేసిన ఘటనలో పరారీలో ఉన్న నిర్వాహకులను బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాల్లోకి వెళ్తే..బంజారాహిల్స్ రోడ్ నం.3లోని టేల్స్ ఓవర్ స్పిరిట్స్ (టాస్) పేరుతో ఉప్పల్‌కు చెందిన బింగి బలరామ్ గౌడ్, బింగి శ్రీనివాస్‌గౌడ్‌లు బార్ అండ్ రెస్టారెంట్‌ను నిర్వహిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా బార్‌లో డీజే సౌండ్స్ పెట్టడంతోపాటు ఎక్కువమంది కస్టమర్లను ఆకర్శించేందుకు యువతులను ఎరగావేసి అశ్లీల నృత్యాలు చేయిస్తున్నారు. దీంతో రెండ్రోజుల క్రితం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి 42మంది యువతులతోపాటు 100మంది కస్టమర్లను అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ మొత్తం వ్యవహారంలో ప్రధాన పాత్రధారులైన బార్ నిర్వాహకులు బలరామ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్‌లను సోమవారం రిమాండ్‌కు తరలించారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వాహనదారుడు మృతి

కాచిగూడ, అక్టోబర్ 21: ఆర్టీసీ బస్సు ఢీకొని ర్యాపిడో వాహనదారుడు మృతి చెందాడు. ఈ సంఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గోషామహల్ ప్రాంతానికి చెందిన జగదీశ్వర్ కుమారుడు జి.శ్యాంసుందర్(41) ర్యాపిడో వాహనం నడుపుతున్నాడు. సోమవారం ర్యాపిడో వాహనంపై చాదర్‌ఘాట్ నుంచి కాచిగూడకు వస్తుండగా మార్గమధ్య నింబోలిఅడ్డాలో కాచిగూడ నుంచి చాదర్‌ఘాట్‌కు వెళ్తున్న బర్కత్‌పుర డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు(ఏపీ 21 జెడ్ 0050) బైక్‌ను ఢీకొనడంతో శ్యాంసుందర్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అంబులెన్స్ తరహాలో విద్యుత్ వాహనాలు

అత్యవసర సేవలకు వినియోగం

గ్రేటర్‌లో 57 వాహనాలు.. ప్రారంభించిన డిప్యూటీ సీఎం

నగరంలో అత్యవసర సమయంలో విద్యుత్ సేవలను అందించేందుకు కొత్తగా అందుబాటులోకి తెచ్చిన వాహనాలను ప్రారంభిస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

సిటీబ్యూరో, అక్టోబర్ 21 (నమస్తే తెలంగాణ): గ్రేటర్ హైదరాబాద్‌లో అత్యవసర విద్యుత్ సేవల పునరుద్ధరణకు ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాలను (విద్యుత్ అంబులెన్స్‌లు) ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా నగర ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు అంబులెన్స్ తరహాలో ప్రత్యేక వాహనాలను విద్యుత్ శాఖ తీసుకువచ్చిందన్నారు. విద్యుత్ సరఫరాలో ఎక్కడైనా అంతరాయం ఏర్పడితే సెంటర్ బ్రేక్ డౌన్ విభాగాన్ని పటిష్టపరిచేందుకు అన్ని డివిజన్లలో ఈ ప్రత్యేక వాహనాలను అందుబాటులో ఉంచనున్నామన్నారు. అంతరాయం ఏర్పడితే టోల్‌ఫ్రీ నంబర్ 1912కు కాల్ చేస్తే .. వెంటనే అత్యవసర సేవల సిబ్బంది అందుబాటులోకి వస్తారని తెలిపారు. ప్రస్తుతం నగరంలో 57 సబ్ డివిజన్‌లు ఉన్నాయని, ప్రతి డివిజన్‌కు ఒక వాహనాన్ని కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రతి వాహనంలో ఒక అసిస్టెంట్ ఇంజినీర్, ముగ్గురు లైన్స్ సిబ్బంది, అవసరమైన మెటీరియల్‌తో పాటు 24 గంటల పాటు సిద్ధంగా ఉంటారు. ప్రతి వాహనంలో ధర్మో విజన్ కెమెరాలు, పవర్ రంపం మిషన్, నిచ్చెనలు, ఇన్సులేటర్లు, కండక్టర్లు, కేబుల్స్ వంటివి ఉంటాయి. ఈ వాహనంలో ఎర్త్ రాడ్లు, హెల్మెట్ వంటి భద్రతా పరికరాలు ఉంటాయి. కొత్తగా వచ్చిన వాహనాలు ట్రాన్స్‌ఫార్మర్లను తీసుకువెళ్లగలిగే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ఫలితంగా సిబ్బంది వాటిని సమయంలో తరలించడానికి, మార్చడానికి అవకాశం ఏర్పడుతుంది. టీజీఎయిమ్స్(టీజీఏఐఎంఎస్) యాప్ అత్యవసర ప్రదేశాన్ని గుర్తించడంలో సహాయపడుతుందని, సిబ్బంది అవసరమైన ప్రదేశానికి వేగంగా చేరుకుంటారని ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. కార్యక్రమంలో ఇంధనశాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సీఎండీలు ముషారఫ్ అలీ, వరుణ్ రెడ్డిలు పాల్గొన్నారు.

సీఎం కప్ టార్చ్ ర్యాలీ..

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో అక్టోబర్ 8న ప్రారంభించిన సీఎం కప్ టార్చ్ ర్యాలీ ఆదివారం సాయంత్రం మేడ్చల్ జిల్లాకు చేరగా.. సోమవారం తూంకుంట చౌరస్తా నుంచి తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ వరకు ర్యాలీ నిర్వహించారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో 450 మంది విద్యార్థులు, క్రీడాకారులు , స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేనారెడ్డి, సీనియర్ ప్లేయర్ మర్రి లక్ష్మారెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి జీవీ గోపాల్‌రావు, తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాల ఓఎస్‌డీ సుధాకర్, స్పోర్ట్స్ ఆఫీసర్ బోస్, లైసెన్స్ ఆఫీసర్ మధు, కోచ్‌లు పాల్గొన్నారు.

- శామీర్‌పేట, అక్టోబర్ 21

ఇన్‌స్టాగ్రామ్ ప్రకటన చూసి 1.21 లక్షలు పోగొట్టుకున్నాడు

సిటీబ్యూరో, అక్టోబర్ 21 (నమస్తే తెలంగాణ): ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చిన ప్రకటనతో ఓ విద్యార్థి.. సూట్ కొనుగోలుకు యత్నించి.. సైబర్‌నేరగాళ్ల బారిన పడి రూ.1.21 లక్షలు పోగొట్టుకున్నాడు. సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసుల వివరాల ప్రకారం.. ఓ విద్యార్థి.. ఇన్‌స్టాగ్రామ్ చూస్తుండగా ఒక బట్టల దుకాణానికి సంబంధించిన పేజీలోకి వెళ్లాడు. అక్కడ ఒక సూట్‌కు సంబంధించిన ప్రకటన చూసి అందులో ఉన్న నంబర్‌కు వాట్సాప్ ద్వారా కాంటాక్టు అయ్యాడు. రూ.1799కి డ్రెస్, డెలివరీ చార్జీలు మరో రూ. 100 అని చెప్పి, పేమెంట్ కోసం ఒక లింక్‌ను పంపించగా.. సదరు విద్యార్థి రూ. 1900 పంపించాడు. అనంతరం సదరు వ్యాపారి.. విద్యార్థికి ఫోన్‌చేసి, ఆ డబ్బు మరో ఖాతాకు పంపించాలని, మీరు మొదట పంపించిన డబ్బు తిరిగి వాపసు వస్తుందని నమ్మించి.. మరో లింక్ పంపించాడు. అందులో క్రెడిట్‌కార్డు ద్వారా పేమెంట్ చేస్తుండగా సైబర్ నేరగాళ్లు వివరాలు సేకరించి..కార్డు నుంచి మూడు దఫాలుగా రూ. 1.21 లక్షలు కాజేశారు. దీనిపై బాధితుడు సీసీఎస్ సైబర్‌క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అభినందన..

భారత క్రీడా ప్రాధికార సంస్థ(సాయ్) గోపీచంద్ అకాడమీలో శిక్షణ పొందుతున్న నిఖత్‌జరీన్, జివాంజీ దీప్తిని సోమవారం అభినందిస్తున్న జూనియర్ అథ్లెటిక్స్ చీఫ్ కోచ్ నాగపురి రమేశ్

మాస్టర్స్ స్విమ్మింగ్ చాంపియన్ విజేందర్‌సింగ్

హైదరాబాద్, ఆట ప్రతినిధి: సికింద్రాబాద్ జీహెచ్‌ఎంసీ పూల్ వేదికగా జరుగుతున్న 9వ తెలంగాణ మాస్టర్స్ స్విమ్మింగ్ చాంపియన్‌షిప్‌లో కున్వర్‌సాయి విజేందర్‌సింగ్ జోరు కనబరిచాడు. సోమవారంతో ముగిసిన టోర్నీలో విజేందర్‌సింగ్ మూడు స్వర్ణాలు సహా రజతంతో మెరిశాడు. పురుషుల 55 నుంచి 59 వయసు విభాగం 400మీటర్ల ఫ్రీస్టయిల్‌లో, 200మీ ఫ్రీస్టయిల్‌లో, 200మీ వ్యక్తిగత మెడ్లే ఈవెంట్‌లో మూడు పసిడి పతకాలు సొంతం చేసుకోగా, 100మీ ఫ్రీస్టయిల్‌లో రజతం దక్కింది. ఈ టోర్నీలో ప్రతిభ కనబరిచిన స్విమ్మర్లు భోపాల్‌లో వచ్చే నెలలో జరగనున్న జాతీయ మాస్టర్స్ టోర్నీలో పోటీపడనున్నారు.

రూ.3కోట్ల విలువైన
గంజాయి, డ్రగ్స్ దహనం

సిటీబ్యూరో, అక్టోబర్ 21 (నమస్తే తెలంగాణ): నగరంలోని వివిధ ఎక్సైజ్ స్టేషన్‌ల పరిధిలో పట్టుబడిన రూ.3కోట్ల విలువైన 756కిలోల గంజాయితో పాటు 8గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్, 1234.06కిలోల పాపిస్టన్, 10కిలోల హాషిష్ ఆయిల్, కొకైన్, 10కిలోల గంజాయి చాక్లెట్లు, 6గంజాయి మొక్కలు, 1.315కిలోల ఎండు గంజాయిని దహనం చేశారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ శ్రీధర్ కథనం ప్రకారం...నగరంలోని ముషీరాబాద్, జూబ్లీహిల్స్, కాచిగూడ, మలక్‌పేట, సికింద్రాబాద్, నారాయణగూడ, ధూల్‌పేట ఎక్సైజ్ ఠాణాల పరిధిలో మొత్తం 219 కేసు ల్లో రూ.189కోట్ల విలువ చేసే 756.356కిలోల గంజాయి. 1.315కిలో ల ఎండు గంజాయి, రూ.62లక్షల విలువ చేసే పాపిస్టన్, రూ.37లక్షల విలువ చేసే కొకైన్, రూ.10లక్షల విలువ చేసే హాషిష్ ఆయిల్, రూ.2లక్షల విలవ చేసే ఎండీఎంఏ, ఎల్‌ఎస్‌డీ బ్లాస్ట్స్ .. మొత్తం రూ.3కోట్ల విలువైన మత్తు పదార్థాలను నిందితుల వద్ద నుంచి స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. కేసుల విచారణ పూర్తవ డంతో ఈ మత్తు పదార్థాలను హైదరాబాద్ డ్రగ్ డిస్‌పోజల్ కమిటీ చైర్మన్ కేపీబీ శాస్త్రీ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా, నందిగామ, ఈదుల పల్లిలోని జీకే మల్టీకేవ్ ఇండియా ప్రైవేట్ కం పెనీలో సోమవారం ఆబ్కారీ అధికారుల సమక్షంలో దహనం చేశారు. ఈ సందర్భంగా వివిధ కేసుల్లో పెద్ద ఎత్తున మత్తు పదార్థాలను పటుకున్న ఆబ్కారీ అధికారులు, సిబ్బందిని కమిషనర్ శ్రీధర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి, హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ కేపీబీ శాస్త్రీ, అసిస్టెంట్ కమిషనర్ అనిల్‌కుమార్‌రెడ్డిలు అభినందించారు.

బహిరంగ ప్రకటన

[గౌరవనీయ NCLT హైదరాబాద్ యొక్క 17-09-2024 తేదీనాటి ఉత్తర్వులకు అనుగుణంగా]

ఎలైట్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క శ్రీ బీరెడ్డి నాగిరెడ్డి, పర్సనల్ గ్యారంటార్‌కు గమనిక నిమిత్తం

1	పర్సనల్ గ్యారంటార్ పేరు	శ్రీ బీరెడ్డి నాగిరెడ్డి
2.	తండ్రి/భర్త పేరు	తెలియదు
3	పర్సనల్ గ్యారంటార్ చిరునామా	విల్లా నెం. 7 మరియు విల్లా నెం. 25, విల్లా గ్రీన్స్, గండిపేట, హైదరాబాద్-500 075.
4	బ్యాంక్రప్టసీ ప్రొసీడింగ్స్ కోరుతూ PIRP మరియు IA ఉత్తర్వుల వివరాలు	CP(IB) No. 372/95/HDB/2022 IA (IBC) 1601/2024
5	దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా	చీఫ్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, SAM బ్రాంచ్, సుల్తాన్ బజార్, హైదరాబాద్-500 001, brmgr1508@mahabank.co.in

గమనిక: పైన తెలిపిన పర్సనల్ గ్యారంటార్‌కు ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016 లోని సెక్షన్ 121 క్రింద తన రిజిస్టర్డ్ చిరునామాకు పంపిన నోటీసులు బట్వాడా కాకుండా తిరిగి వచ్చినవని తెలియజేయడమైనది. గౌరవనీయ NCLT హైదరాబాద్ 17-09-2024 తేదీనాటి తమ ఉత్తర్వుల ప్రకారం ప్రతివాది (పర్సనల్ గ్యారంటార్) నివసిస్తున్న ప్రాంతంలో సర్క్యులేషన్ గల మాతృభాష మరియు ఇంగ్లీషులో పత్రికా ప్రచురణ ద్వారా లేదా సాధారణ విధానంలో తాజా నోటీస్ జారీ చేయవల్సిందిగా పిటిషనర్‌ను ఆదేశించినది. సదరు విషయం 27-11-2024కు వాయిదా వేయబడినది. ఇందునిమిత్తమే ఈ ప్రకటన జారీ చేయబడినది.

తేది: 21-10-2024, ప్రదేశం: హైదరాబాద్.

సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, SAM బ్రాంచ్, హైదరాబాద్.

బహిరంగ ప్రకటన

[గౌరవనీయ NCLT హైదరాబాద్ యొక్క 17-09-2024 తేదీనాటి ఉత్తర్వులకు అనుగుణంగా]

బేకేస్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క శ్రీ పీసపాటి నారాయణ, పర్సనల్ గ్యారంటార్‌కు గమనిక నిమిత్తం

1	పర్సనల్ గ్యారంటార్ పేరు	శ్రీ పీసపాటి నారాయణ
2.	తండ్రి/భర్త పేరు	మార్కండేయ శర్మ
3	పర్సనల్ గ్యారంటార్ చిరునామా	1-7-12, ఫ్లాట్ నెం.416, శాంతశ్రీరాం చిప్పెండేల్, గోల్కొండ క్రాస్ రోడ్స్, ముషీరాబాద్, హైదరాబాద్-500 020.
4	బ్యాంక్రప్టసీ ప్రొసీడింగ్స్ కోరుతూ PIRP మరియు IA ఉత్తర్వుల వివరాలు	CP(IB) No. 366/95/HDB/2022 IA (IBC) 1602/2024
5	దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా	చీఫ్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, SAM బ్రాంచ్, సుల్తాన్ బజార్, హైదరాబాద్-500 001, brmgr1508@mahabank.co.in

గమనిక: పైన తెలిపిన పర్సనల్ గ్యారంటార్‌కు ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016 లోని సెక్షన్ 121 క్రింద తన రిజిస్టర్డ్ చిరునామాకు పంపిన నోటీసులు బట్వాడా కాకుండా తిరిగి వచ్చినవని తెలియజేయడమైనది. గౌరవనీయ NCLT హైదరాబాద్ 17-09-2024 తేదీనాటి తమ ఉత్తర్వుల ప్రకారం ప్రతివాది (పర్సనల్ గ్యారంటార్) నివసిస్తున్న ప్రాంతంలో సర్క్యులేషన్ గల మాతృభాష మరియు ఇంగ్లీషులో పత్రికా ప్రచురణ ద్వారా లేదా సాధారణ విధానంలో తాజా నోటీస్ జారీ చేయవల్సిందిగా పిటిషనర్‌ను ఆదేశించినది. సదరు విషయం 27-11-2024కు వాయిదా వేయబడినది. ఇందునిమిత్తమే ఈ ప్రకటన జారీ చేయబడినది.

తేది: 21-10-2024, ప్రదేశం: హైదరాబాద్.

సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, SAM బ్రాంచ్, హైదరాబాద్.

వీడని వృద్ధ దంపతుల హత్య మిస్టరీ?

నిందితుల కోసం తీవ్రంగా గాలింపు

పోలీసుల అదుపులో డ్రైవర్..?

అంబర్‌పేట, అక్టోబర్ 21: అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని సాయిబాబానగర్ కాలనీలో ఈ నెల 17న జరిగిన వృద్ధ దంపతులు పి.లింగారెడ్డి, ఊర్మిళదేవిల దారుణ హత్య కేసు మిస్టరీ ఇంకా వీడలేదు. నిందితుల కోసం పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి తీవ్రంగా గాలిస్తున్నారు. ఇప్పటికే హత్య జరిగిన ప్రాంతంలో ఉన్న సీసీటీవీ ఫుటేజీల డీవీఆర్‌లను పోలీసులు స్వాధీనం చేసుకొని నిందితుల కోసం శోధిస్తున్నారు. అనుమానితుడిగా భావిస్తున్న మృతుల అల్లుడి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది. అలాగే మృతుల ఇంట్లో అద్దెకు ఉంటున్న వారు, ఇంట్లో పనిమనిషిని కూడా పిలిచి విచారించి.. వారినుంచి సమాచారం సేకరించినట్లు సమాచారం. అయితే హత్య జరిగిన ఇంటి ముందు కొబ్బరిచెట్లు పొడవుగా ఉండడం, ఆ ప్రాంతమంతా చీకటిగా ఆవరించి ఉండడం..ఆ చుట్టుపక్కల ఉన్న కెమెరాల్లో సరిగ్గా రికార్డు కాకపోవడం కూడా ఈ కేసు విచారణలో అవరోధంగా మారాయి. డ్రైవర్ మీదనే ఫోకస్ పెట్టి విచారణ సాగుతున్నట్లు సమాచారం. గత రెండు రోజులుగా కేసు మిస్టరీని ఛేదించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

ప్రశాంతంగా గ్రూప్-1 పరీక్ష

మేడ్చల్, అక్టోబర్21(నమస్తే తెలంగాణ): మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో సోమవారం జరిగిన గ్రూప్-1 పరీక్షకు 5,779 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన గ్రూప్-1 పరీక్షకు సంబంధించి 27 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా 17,779 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 12,000 మాత్రమే హాజరైనట్లు అధికారులు వెల్లడించారు. ఉప్పల్‌లోని స్ఫూర్తి , వాగ్దేవి, మేఘా మహిళా డిగ్రీ కళాశాలను అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి పరిశీలించగా, కూకట్‌పల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బాచ్‌పల్లిలోని వీఎన్‌ఆర్ ఇంజినీరింగ్ కళాశాల, చింతల్‌లోని రెయిన్‌బో డిగ్రీ కళాశాల, దూలపల్లిలోని సెయింట్ మార్టిన్ కళాశాలలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాధికాగుప్తా పరిశీలించారు.

సైబరాబాద్ పరిధిలో..

సిటీబ్యూరో, అక్టోబర్ 21 (నమస్తే తెలంగాణ): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ పరీక్షలను వాయిదా వేయాలంటూ గత నాలుగైదు రోజులుగా గ్రూప్-1 అభ్యర్థులు పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగిన నేపథ్యంలో సోమవారం నుంచి ప్రారం భమైన పరీక్షలకు ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా పరీక్షా కేంద్రాల వద్ద భారీ పోలీసు బలగాలను మోహరించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ విధించారు. ఎలాంటి ఆందోళనలు, నిరసనలకు తావు లేకుండా పరీక్షా కేంద్రాలతో పాటు వాటి పరిసర ప్రాంతాల్లో సైతం భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉత్సాహంగా ఎస్ఎఫ్ఏ పోటీలు

హైదరాబాద్, ఆట ప్రతినిధి: క్రీడలను అందరికీ చేరువ చేయ్యాలనే ఉద్దేశంతో మొదలైన స్పోర్ట్స్ ఫర్ ఆల్(ఎస్ఎఫ్ఏ) చాంపియన్‌షిప్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. స్థానిక గచ్చిబౌలి స్టేడియంలో అథ్లెటిక్స్‌తోపాటు బాస్కెట్‌బాల్, చెస్, హ్యాండ్‌బాల్, వాలీబాల్ పోటీలు జరుగుతున్నాయి. బాలుర అండర్-12 లాంగ్‌జంప్ ఈవెంట్‌లో హర్వీశ్‌శ్రీ పసిడి పతకంతో మెరువగా, అండర్-18 షాట్‌పుట్‌లో ఒమర్ అలీ స్వర్ణం సొంతం చేసుకున్నాడు. బాలికల అండర్-12 లాంగ్‌జంప్‌లో శ్రీసాయి అనన్య అగ్రస్థానంలో నిలిచింది. మరోవైపు యూసుఫ్‌గూడ స్టేడియంలో క్వైాండో పోటీలు రసవత్తరంగా సాగుతుండగా, ఎల్బీ స్టేడియంలో ఫుట్‌బాల్ పోటీలు అభిమానులను అలరిస్తున్నాయి. ఈనెల 28 వరకు ఎస్ఎఫ్ఏ పోటీలు జరగనున్నాయి. ఇందులో 22 క్రీడావిభాగాల్లో 920 స్కూళ్ల నుంచి 23,000 మంది అథ్లెట్లు పోటీపడుతున్నారు.

ముత్యాలమ్మ ఆలయంపై దాడి కేసులో
హోటల్ యజమాని, మేనేజర్ అరెస్టు

మారేడ్‌పల్లి, అక్టోబర్ 21: సికింద్రాబాద్‌లోని ముత్యాలమ్మ ఆలయంపై దాడి చేసిన నిందితుడికి ఆశ్రయం కల్పించిన హోటల్ యజమాని, మేనేజర్‌లను గోపాలపురం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ మెట్రో పోలీస్ హోటల్‌లో ఇంగ్లీష్ హాజ్ ఆఫ్ అకాడమీ పేరిట ముంబైకి చెందిన మునావర్ జామ కొంత కాలంగా వ్యక్తిత్వ వికాస శిక్షణను ఇస్తున్నారు. ఈ శిక్షణలో ఆయన ప్రసంగాలకు ఆకర్షితుడైన ఓ వ్యక్తి కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ ఆలయంపై దాడి చేశాడు. విషయం తెలుకున్న హోటల్ యజమాని, మేనేజర్ పరారీలో ఉన్నారు. మత విద్వేషాలకు వేదికగా ఈ హోటల్ నిలిచిందని, ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఈ కార్యక్రమాలు చేపట్టడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పటికే రెవెన్యూ, పోలీసు అధికారులు మెట్రో పోలీస్ హోటల్‌ను సీజ్ చేశారు. దుబాయి నుంచి రాగానే హోటల్ యజమాని అబ్దుల్ రషీద్, హోటల్ మేనేజర్ రెహ్మాన్‌లపై 4 కేసులు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న మునావర్ జామ, కలీఫ్ అహ్మద్‌ల కోసం ప్రత్యేక టీంలు గాలిస్తున్నాయి.

విద్యుత్ షాక్‌తో
యువకుడు మృతి

మారేడ్‌పల్లి, అక్టోబర్ 21: విద్యుత్ షాక్‌తో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం...ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వినేయ్ నిషాద్ (18) జీవనోపాధి నిమిత్తం 2 సంవత్సరాల క్రితం నగరానికి వలస వచ్చి హఫీజ్‌పేట ఆదిత్యానగర్ కాలనీలో నివాసం ఉంటూ ఇంటీరియర్ కాంట్రాక్టర్ దినేశ్‌లుంగాని వద్ద పని చేస్తున్నాడు. సోమవారం ఉదయం వెస్ట్ మారేడ్‌పల్లిలోని స్కాలర్ అపార్టుమెంట్‌లో వినేయ్ నిషాద్ ఇనుపకుర్చీపై నిలబడి పని చేస్తుండగా..విద్యుత్ వైర్ తెగి అతనిపై పడడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. ఈ మేరకు ఇంటీరియర్ కాంట్రాక్టర్‌పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

TELANGANA STATE CO-OPERATIVE APEX BANK LTD.

(State Govt. Partnered Scheduled Bank); # 4-1-441, Troop bazar, Hyderabad-500 001, BRCC, Bkg. Department. Ph.: 040-24685557, Fax: 040-24685610; www.tscab.org

232nd GOLD AUCTION NOTICE

Public auction of pledged gold ornaments pertaining to the Gold Loan defaulters under Normal and Commercial gold loans as per the list given below will be held at the Bank's Head Office premises situated at Troop Bazar, Hyderabad on **29.10.2024.** The EMD of Rs. 10,000/- will be collected in Cash on production of PAN & Residence Proof (Xerox) along with originals between **01.00 PM and 01.30 PM** and the auction will begin at **01.30 PM.** Publication charges will be loaded for the loan A/Cs published today and closed on or after **22.10.2024.** The Bank has right to cancel / postpone the auction without any notice. **Further GST @ 3% will be charged on the bid amount as per the directions of Government of India.**

VIDYANAGAR BRANCH: 787/23028, Subhani, H.NO. 2-2-647/230, Baghamberpet, Hyd. **MALAKPET BRANCH:** (1) 787/27744, Mohd Sarfaraz Ahmed, 16-9-406/17, Old Malakpet, Hyd. (2) 787/27844, Shaikh Mohammad Hussain, 16-3-949, Chanchalguda, Hyd. (3) 787/27915, Ibrahim Ali Khan, 16-8-52/1, Chanchalguda, Hyd. **SECUNDERABAD BRANCH:** (1)787/20623, Victor Jacob, H.No. 12-12-135, Ravindra Nagar, Tarnaka, (2) 787/20632, P. Balamani, 1-4-1/8, Padmashali Colony, Hyd (3) 787/20715, B. Kiran Kumar, 5-4-212/138, Ambedkar Nagar, Hyd. **SAIDABAD BRANCH:** (1) 787/37323, Saheer Faima, 17-6-195, Dabeerpura, Hyd. (2) 787/37344, Anjali Boya, H.No. 16-11-16/G/C32F1, Old Malakpet, Hyd. (3) 787/37366, P. Venkatesh, H.No. 16-1-427/10, Akalavya Nagar, Hyd. (4) 787/37394, K. Rajeshwari, H.No. 16-1-